క్లుప్తంగా

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



నేదునూరులో నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రాలు అందిస్తున్న నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరు, అనుబంధ గ్రామం మాన్యగూడలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ఆదేశాల మేరకు మంగళవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొడపు వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఎన్నుకొని ప్రకటించారు. నేదునూరు గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మాలగల్ల మహేందర్, ఉపాధ్యక్షులుగా ఆదిరాల సుధాకర్, గుమ్మడి సాయికిరణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఎండీ సోహైల్‌బేగ్, మహేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా బైకం లోకేశ్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు. మాన్యగూడ కమిటీ అధ్యక్షుడిగా వరికుప్పల శివకుమార్, ఉపాధ్యక్షులుగా ఎగిరిశెట్టి గణేష్, వరికుప్పల శివకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా వలిగె చింటూ, భానువత్ ప్రేమ్‌కుమార్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా వరికుప్పల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల కో–ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్.పాండురంగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎస్.నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

నేడు రైతుబజార్‌కు సెలవు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్ రైతు బజార్‌కు ప్రతి నెల మూడవ బుధవారం సెలవు ఉన్నందున ఎలాంటి క్రయ విక్రయాలు ఉండవని ఈఓ స్రవంతి తెలిపారు. గురువారం యథావిధిగా క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చంపాపేట: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ దుర్గాభవానీనగర్ కాలనీకి చెందిన విజయ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. రెక్కాడితే కాని పూటగడవని విజయ కుటుంబ సభ్యులకు ఆసుపత్రి చికిత్స బిల్లు చెల్లించేందుకు అప్పు చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయించగా ఆమెకు మంజూరైన రూ.2 లక్షల ఎల్ఓసీని విజయ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

నూతన కమిటీ ఎన్నిక

ఎల్‌బీనగర్: బీజేపీ మన్సూరాబాద్ డివిజన్ సభ్యులు మంగళవారం మన్సూరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జగన్, ప్రమోద్‌రెడ్డి, సంపత్‌గౌడ్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా శ్యాంసుందర్‌రెడ్డి, నవీన్‌రావు, కార్యదర్శులుగా మోహన్‌రెడ్డి, నరసింహుడు, గోవిందరెడ్డి, విజయలక్ష్మి, కోశాధికారిగా దామోదర్‌గౌడ్, ఆఫీస్ ఇన్‌చార్జిగా ఎల్లారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మంగారెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్‌గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా మెరిగమల్ల విజయ్‌కుమార్ ఎన్నికైనట్లు అధ్యక్షుడు తెలిపారు.

సురేష్‌కు క్యాష్ అవార్డు

ఎల్‌బీనగర్: 6వ ఐడబ్ల్యూపీఎల్ ఇండియన్ వీల్ చైర్ క్రికెట్ పోటీలు ఈ నెల 15న న్యూఢిల్లీలో ముగిశాయి. ఈ పోటీల్లో హైదరాబాద్ హరికేన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. పోటాపోటీగా జరిగిన ఫైనల్‌లో హైదరాబాద్ హరికేన్ జట్టుపై ఢిల్లీ దబాంగ్ జట్టు విజయం సాధించింది. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన హైదరాబాద్ హరికేన్ జట్టు వైస్ కెప్టెన్ ఎల్‌బీనగర్ వాసి ధరవత్ సురేష్ రూ.5 వేల క్యాష్ ప్రైజ్‌ను అందుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఫైనల్ మ్యాచ్‌లో అత్యధికంగా 62 పరుగులు సాధించినట్లు సురేష్ తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

చాదర్‌ఘాట్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మలక్‌పేట బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ యుగంధర్ పిలుపునిచ్చారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం మలక్‌పేటలోని బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు.



బడంగ్‌పేట్: విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు



మీర్‌పేట: అడ్మిషన్ల కోసం వచ్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రైవేట్‌కు దీటుగా బోధన

- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సీటు కోసం పోటీ
- క్యూ కడుతున్న తల్లిదండ్రులు



కందుకూరు: గతేడాది అందుబాటులోకి వచ్చిన నూతన భవనం

కందుకూరు: ప్రైవేట్‌కు దీటుగా కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు, బోధన అందుతుండటంతో ఆ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. మరో పక్క విద్యార్థినుల సంఖ్య కంటే అదనంగా ఇప్పటికే చేరడంతో సీటు కోసం తల్లిదండ్రులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదీ మండల కేంద్రానికి సమీపంలోని కొత్తగూడ పంచాయతీ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రస్తుత పరిస్థితి.

500లకు పైగా విద్యార్థినులు

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా ప్రభుత్వం ఇక్కడ విద్యార్థినులకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పించింది. సరిపడా తరగతి గదులు, డైనింగ్, హాస్టల్ వసతి ఉంది. దీంతో పాటు తల్లిదండ్రులకు అక్కడ తమ పిల్లలను చేర్పిస్తే రక్షణ ఉండటంతో పాటు సరైన పోషణ, ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుండటంతో సీటు కోసం పైరవీలు సైతం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ పాఠశాలలో 380 మంది విద్యార్థినులు ఉండాల్సి ఉండగా గతేడాది 530 మంది వరకు చదువుకున్నారు. ఈ ఏడాది అంతకంటే ఎక్కువే పెరిగే అవకాశం ఉందంటున్నారు నిర్వాహకులు.

సర్కారు బడులవైపు పరుగులు

బడంగ్‌పేట్: ఫీజుల మోత తట్టుకోలేక సర్కారు బడుల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు పరుగులు తీస్తున్నారు. బడంగ్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ ఏడాది 150కి పైగా అడ్మిషన్లు పెరగనున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. 6 నుంచి 10 తరగతుల వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన అందిస్తున్నారు. 19 మంది రెగ్యూలర్ ఉపాధ్యాయులు, 5 మంది విద్యావలంటీర్లతో, ఫిజికల్ డైరెక్టర్‌తో బోధన నిర్వహిస్తున్నారు. తమ పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చేర్పించేందుకు పేరెంట్స్ ఇష్టపడుతుండటం గమనార్హం.

కొనసాగుతున్న అడ్మిషన్లు

మీర్‌పేట: మీర్‌పేట జిల్లెలగూడలోని చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 182 కొత్త విద్యార్థులు చేరారని, ఇంకా 60 మంది వరకు చేరే అవకాశం ఉందని మండల విద్యాధికారి కృష్ణయ్య తెలిపారు. నూతన చేరికలన్నీ ఇంగ్లిష్ మీడియంలోనే ఉండటం విశేషం. మన ఊరు మన బడి కింద ఈ పాఠశాలను అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే.

టీం వర్క్‌తోనే



మాకు సరిపడా బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు. విద్యార్థినులకు సరిపడా తరగతి గదులు,హాస్టల్ వసతి, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించింది. టీం వర్క్‌తోనే మా పాఠశాలకు జిల్లా స్థాయిలో మంచి పేరు వచ్చింది. ప్రచారం కావడంతో చాలా మంది తమ పిల్లలను చేర్పించడానికి పోటీ పడుతున్నారు. – భార్గవి, ప్రిన్సిపాల్, కేజీబీవీ, కొత్తగూడ

నాణ్యమైన విద్య



అన్ని తరగతుల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుంది. ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి. క్రమశిక్షణగా పిల్లలను బడికి పంపించే బాధ్యత తల్లిదండ్రులదే. విద్యార్థుల కోసం వచ్చిన మెటీరియల్స్‌ను పంపిణీ చేస్తున్నాం.

– రాములు, హెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్, బడంగ్‌పేట్

పెద్దచెరువును అభివృద్ధి చేయాలి



చెరువు వద్ద అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎమ్మెల్యే సబితారెడ్డి

మీర్‌పేట: పెద్దచెరువును అన్ని విధాలా అభివృద్ధి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మీర్‌పేట పెద్దచెరువు వద్ద చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. సుందరీకరణలో భాగంగా బతుకమ్మ ఘాట్, వాకింగ్ ట్రాక్, లైట్లు, క్రీడా ప్రాంగణాలను పరిశీలించి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, మాజీ ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు పల్లె జంగయ్యగౌడ్, రాజ్‌కుమార్, భూపేశ్‌గౌడ్, కామేశ్‌రెడ్డి, మాదరి రమేశ్, రాఘవరెడ్డి, సునీత, విజయలక్ష్మి ఉన్నారు.

ఓపెన్ క్యాంపస్ డ్రైవ్‌కు స్పందన

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ అవంతి డిగ్రీ, పీజీ కాలేజీ క్యాంపస్‌లో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్, ప్లే కన్సల్టింగ్ సర్వీసెస్ సహకారంతో మంగళవారం ఓపెన్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు మాట్లాడుతూ.. యువతకు కలిసి వస్తున్న ఉపాధి, ఉద్యోగావకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాంపస్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించిందని 86 కాలేజీల నుంచి 362 విద్యార్థులు హాజరు కాగా, 147 ఎంపికయ్యారన్నారు.

పార్కింగ్ వాహనాల తొలగింపు

వనస్థలిపురం: వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ వద్ద సీజ్‌చేసి నెలల తరబడి పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను తరలించారు. వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను పోలీస్‌స్టేషన్ పక్కరోడ్డులో, సమీపంలోని హెచ్ఎండీఏ పార్క్ ముందు పార్కింగ్ చేస్తున్నారు. ఈ వాహనాల పార్కింగ్‌తో పార్కుకు వచ్చేవారు, సమీప గృహస్తులు కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి వాహనాలను తొలగించాలని కోరడంతో ఎట్టకేలకు వాటిని తొలగించారు.

నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా

హస్తినాపురం: వైద్యం వికటించి తన భర్త మృతికి కారణమైన ఆసుపత్రి యాజమాన్యం నష్టపరిహారంగా రూ.12 లక్షలు డిపాజిట్ చేస్తామని, ఇవ్వకుండా వేధిస్తున్నారని మృతుడి భార్య సిల్వేరు మంగమ్మ ఆరోపిస్తూ మంగళవారం ఆస్పత్రి ఎదుట ధర్నాకు దిగారు. వైద్యం వికటించి తన భర్త సిల్వేరు మల్లయ్య గత నెల 15న మృతి చెందడంతో పెద్ద మనుషుల సమక్షంలో నష్టపరిహారంగా రూ.12 లక్షలు ఒప్పుకున్నారు. దీనిపై ధర్నా చేశారు.

సూర్యగిరి ఎల్లమ్మకు పూజలు



భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం అమ్మవారికి ఇష్టమైనరోజు కావడంతో దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే క్యూలో ఉన్నారు. అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేశారు. భక్తులు నైవేద్యం సమర్పించుకున్నారు. ఆలయం ప్రాగణంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈఓ మోహన్‌రావు, సిబ్బంది మీగడ కాశీనాథ్, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న నవజీవన్‌రెడ్డి తదితరులు

వనస్థలిపురం: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో దోమలతో మలేరియా, డెంగీ తదితర విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, దోమలు వ్యాప్తి చెందకుండా తమ ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు టీ.వీ.రావు, మల్లికార్జున్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, దివాకర్, మదన్, సంగ్రాం, సత్యనారాయణ, వెంకటేష్, శానిటేషన్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దేవాలయ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని వాదే ముస్తఫా బస్తీలోని ప్రాచీనమైన వీరాంజనేయ స్వామి ఆలయ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీజేపీ జల్‌పల్లి మున్సిపాలిటీ, బడంగ్‌పేట్ అధ్యక్షులు టి.మనోజ్ కుమార్, రాళ్లగూడం రామకృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.గురువారెడ్డి, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆలయ స్థలాన్ని ఓ పార్టీకి చెందిన నాయకుడు కబ్జా చేయడం హిందూ ధర్మంపై దాడిగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ స్థలాన్ని పూర్తిగా ఆక్రమించి పార్టీ కార్యాలయాన్ని నిర్మించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఈ స్థలాన్ని కబ్జా చెర నుంచి విడిపించి, కారకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మహేశ్వరం మండలం బీజేవైఎం అధ్యక్షుడు శ్రావణ్, రంగారెడ్డి జిల్లా దిశా బోర్డు సభ్యుడు అంబాజీ శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు శాంతకుమార్, సంతోష్, నాగార్జున, శ్రీకాంత్, హరికృష్ణ, రాజేందర్, శివ, అరవింద్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ వాణి



పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వాణి, అధికారులు

తుక్కుగూడ: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వాణి కోరారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం 16వ రోజు మంగళవారం పుర పరిధిలోని ఇమామ్‌గూడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామస్తులకు పరిసరాల–పరిశుభ్రత, తడి, పొడి చెత్త వేరు చేయడం, సేకరించిన చెత్తను మున్సిపాలిటీ వాహనాలకు అప్పగించడం, పారిశుధ్యం తదితర అంశాలపై ఆవగాహన కల్పించారు. తుక్కుగూడ, రావిర్యాల పబ్లిక్ టాయిలెట్స్‌ను క్లీన్ చేయించామని ఆమె తెలిపారు. తుక్కుగూడలో రోడ్డు మీద వృథాగా నీటిని వదులుతున్న షాప్ నిర్వాహకుడిని గుర్తించి రూ.1500లు జరిమాన విధించామన్నారు. 6వ వార్డులో ఉన్న వీధి కుక్కలను గుర్తించి బ్లూ క్రాస్ సొసైటీకి అప్పగించారు. వ్యాపారులకు వృత్తి వ్యాపార లైసెన్స్‌లను జారీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ సామిక్‌కుమార్, ఆర్ఐ మల్లేశ్, వార్డు అధికారులు, ప్రజలు, పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల భాషాభివృద్ధికి కృషి



చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్త వెంకటేశ్, అంగన్‌వాడీ అధికారులు

సీడీపీఓ శాంతిశ్రీ

తుక్కుగూడ: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల భాషాభివృద్ధికి కృషి చేస్తున్నామని మహేశ్వరం సీడీపీఓ శాంతిశ్రీ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల అంగన్‌వాడీ కేంద్రం–03లో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 2025–26 విద్యాసంవత్సరానికిగాను అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను ఈ కార్యక్రమం ద్వారా ఆహ్వానిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా తాము సరళమైన పద్ధతిలో బొమ్మలు, అంకెలు, తదితర వస్తువులను ఉపయోగించి బోధిస్తున్నామన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సామాజిక కార్యకర్త పార్లకూర్ల వెంకటేశ్ చిన్నారులకు ఉచితంగా బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వై.శివకుమార్, సూపర్‌వైజర్లు విద్యావతి, వార్డు అధికారి మనోహర్, అంగన్‌వాడీ టీచర్ అనురాధ, సిబ్బంది దివ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గం



జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

ఎల్‌బీనగర్: ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గమని, ఆ మార్గంలో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సీపీఐ పార్టీ హయత్‌నగర్ మండల కమిటీ 10వ మహాసభ హయత్‌నగర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ మహాసభకు ఆయనతో పాటు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రాచారి, నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మట్లాడుతూ.. భూపోరాటాల్లో వేలాది మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు, భూముల హక్కులు కల్పించిన ఘనత సీపీఐకే చెందుతుందన్నారు. వందేళ్ల చరిత్ర గల కమ్యూనిస్ట్ పార్టీ దేశ స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. సీపీఐ పార్టీ శతజయంతి ఉత్సవాల వేడుకలను వాడవాడల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలో ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, శోభన్, శ్రీదేవి, అరుణ్ కుమార్‌గౌడ్, రమావత్‌సక్రు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

మహేశ్వరం: గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ సైదులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మెహబ్బత్‌నగర్, మన్సాన్‌పల్లిలో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ నవత, ఆర్ఐ స్వర్ణకుమారి, జూనియర్ అసిస్టెంట్ నరేందర్, టైపిస్టు కల్పన, రికార్డు అసిస్టెంట్ లక్ష్మణ్, సీనియర్ అసిస్టెంట్ పావని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు: వెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గోపాల్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నేదునూరులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, విజయ్, స్థానిక నాయకులు జి.ప్రభాకర్‌రెడ్డి, ఎండీ అఫ్జల్‌బేగ్, దర్శన్, బొర్ర సురేష్, వి.బాబు, జి.రాములు, కె.మహేశ్, ఏ.పాండు, సంజీవరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం: మెహబ్బత్‌నగర్‌లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



కందుకూరు: నేదునూరులో అర్జీలు అందిస్తున్న రైతులు